విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంచుకోవాలి

జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు మంగళవారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అలాగే సాంస్కృతిక, సమాజసేవ, క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.నందిత, సభ్యులు ఎస్.చాందిని, ఈరమ్మ, ప్రసిల్లా, ఎస్.రాజా, ధోనీ, తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్రకు తరలిన నేతలు

◆ కర్నాటక ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రుల సందర్శన ◆ వడివడిగా మరమ్మతులు పూర్తి చేస్తామని ప్రకటన

తుంగభద్ర డ్యాంను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు

డ్యాం మరమ్మతులపై వివరాలను వెల్లడిస్తున్న కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాకు ప్రధాన జలవనరుగా ఉన్న తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడంపై కర్నాటక, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కదిలాయి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం నాడు తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించారు. అదే సమయంలో రాష్ట్ర మంత్రులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లతోపాటు, కర్నాటక మంత్రులు, రాయదుర్గం, గుంతకల్లు, డోన్ ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి జలవనరుల అధికారులు తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించారు. డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతోపాటు నివారణకు తక్షణం తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్ష జరిపారు. నీళ్ల పూర్తిగా పోకముందే వెంటనే గేటు ఏర్పాటు పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టనున్నట్టు ఇంజినీరింగు నిపుణులు కన్నయ్య నాయుడు తెలిపారు. ఆ ప్రక్రియ విజయవంతం కావాలని అందరూ కోరుకోవాలని అక్కడికొచ్చిన నేతలు తెలిపారు.

నేటి నుంచి గేటు నిర్మాణ పనులు ప్రారంభం

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బుధవారం నుంచి గేటు నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయి. నాలుగైదు రోజుల్లో కొత్త గేటు ఏర్పాటు పూర్తవ్వొచ్చని అంచనా వేసస్తున్నాం. నీరు పోయినా ఒక పంటకు ఇబ్బంది ఉండదు. రెండో పంట గురించి ఇప్పుడే చెప్పలేం. గేటు ఏర్పాటు తరువాత వర్షాలొస్తే సానుకూలంగా ఉంటుంది. డ్యామ్ నిర్మాణం జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు 70 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి ఘటన చోటు చేసుకోలేదు. ఇంజినీరింగ్ నిపుణుల అంచనా ప్రకారం ప్రతి 50 సంవత్సరాలకు ఒకసారి గేట్లు మార్పులు చేయాల్సి ఉంది. ఇక్కడ అది జరగలేదని భావిస్తున్నాం. ఇకపై వారు చెప్పినట్టు చర్యలు తీసుకుంటాం. రిజర్వాయర్ సమస్యను రాజకీయం చేయవద్దు. వెంటనే నష్ట నివారణ చర్యలు చేపడుతున్నాం.

ఇంజినీర్ల ప్రయత్నాలు ఫలించాలి

పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి

డ్యామ్‌లో నీళ్లు ఉండగానే గేటు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఇది విజయవంత మవుతే ఇంజనీరింగు అద్భుత మవుతుంది. దేశమంతా దీని వైపు చూస్తోంది. నీటి ప్రవాహంలోనే గేట్లు అమర్చడం కష్ట తరమైన పనే. అయినా ఇంజనీర్లు సాధ్యం చేస్తామని చెబుతు న్నారు. ప్రయ త్నామూ చేస్తున్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలు ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇంజనీర్ల ప్రయత్నాలు ఫలించాలని అందరూ కోరుకోవాలి.

గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు

నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి

ఇంజినీరింగ్ నిపుణులు నీళ్లు ఉండగానే గేట్లు అమర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పోలవరం గేట్లు అమరుస్తున్న ఇంజినీరు కన్నయ్య నాయుడు కూడా ఇక్కడే ఉన్నారు. ఆయన నేతృత్వంలో ఈ పనులు నడుస్తున్నాయి. 1625 అడుగుల వద్దనే గేట్లు అమర్చే ప్రయత్నం జరుగుతోంది. మొత్తం రాతి కట్టడం కాబట్టి స్టాప్‌లాగ్ ఏర్పాటు కష్టతరమైనదే. అయితే నేరుగా గేట్లు ఏర్పాటు జరుగుతోంది.

కార్పొరేషన్‌లో కారు గోల..!

◆ ఎగ్జామినర్ కారు హెల్త్ ఆఫీసర్‌కు కేటాయింపు

◆ పాతవాహనం కేటాయింపు, డ్రైవర్ లేకపోవడంపై ఎగ్జామినర్ ఆగ్రహం

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎగ్జామినర్, ఇంజినీరింగ్ అధికారుల మధ్య కారు గోల కొనసాగుతోంది. చెక్ పవర్ కలిగిన ఎగ్జామినర్‌కు ఉన్న మంచి వాహనాన్ని హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి కేటాయించినట్లు తెలుస్తోంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎగ్జామినర్‌కు ఓ పాత వాహనాన్ని కేటాయించినట్లు సమాచారం. పాత వాహనం కేటాయింపుపై ఎగ్జామినర్ గోవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఈ వాహనానికి డ్రైవర్‌ను కూడా కేటాయించకపోవడంతో డిఈ దాక్షాయినికి ఫోన్ చేసి డ్రైవర్‌ను కేటాయించాలంటూ ఎగ్జామినర్ కోరారు. దీనిపై దాక్షాయిని స్పందిస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధారాణిని అడగాలని తెలిపారు. ఎగ్జామినర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధారాణికి ఫోన్ చేసి డ్రైవర్‌ను కేటాయించాలని కోరగా ఈ విషయంలో తనకు ఏమీ తెలియదని ఆమె బదులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో ఎగ్జామినర్ తీవ్ర అసహన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎగ్జిమినర్ ఆగ్రహంతో ఆ శాఖకు సంబంధించి ఏదైనా ఫైలు పంపాలంటేనే దిగువస్థాయి సిబ్బంది భయపడే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఎగ్జామినర్‌కు సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఇంజినీరింగ్ అధికారులకు లేకపోవడంతో తమకు చిక్కులు వచ్చి పడ్డాయని కిందిస్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధారాణి, డిఈ దాక్షాయిని, అసిస్టెంట్ ఇంజినీర్ ఉమామహేశ్వరి మధ్య ప్రతి చిన్న విషయంలో వివాదం నడుస్తున్నట్లు కార్పొరేషన్‌లో ప్రచారం జరుగుతోంది. గతంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్ రెడ్డి అనుమతి లేకుండానే అప్పటి కమిషనర్ మేఘ స్వరూప్ ఫైళ్లను ఫార్ ఏఈ అని పంపి పనులు చక్కబెట్టినట్లు సిబ్బంది చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన ఫైళ్లపై అసిస్టెంట్ ఇంజినీర్ ఉమామహేశ్వరి సంతకాలు లేకపోవటంతో అప్లోడింగ్‌లో సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక దశలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధారాణి, డిఈఈ దాక్షాయిని ఒక జట్టుగా ఉండి ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీర్లకు అవసరమైన కంప్యూటర్ల టెండర్లను మార్కెట్ రేట్లు తగ్గించి పిలిచినట్లు తెలుస్తోంది. అయితే ఈ టెండర్లను మూడుసార్లకు పైగా పిలవల్సి వచ్చింది. దీంతో ఏడాదిన్నరకు పైగా కంప్యూటర్ల లేకుండానే ఇంజనీరింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నట్టుండి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధారాణి, డిఈఈ దాక్షాయిని నడుమ విభేదాలు తలెత్తడంతో ఈ శాఖల పరిధిలో ప్రతి విషయంలోనూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. సంతలా మారిన ఇంజినీరింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేసి సక్రమంగా పర్యవేక్షణ చేసేవారు లేకపోవటంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా అక్కడ విధులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఎగ్జామినర్ గోవింద్‌కు వాహనం కేటాయింపులో మరోమారు ఇంజినీరింగ్ అధికారుల నడుమ విభేదాలు పొడచూపాయి. ఇలా అధికారుల మధ్య విభేదాలు కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులపై ప్రభావం పడుతోందనే విమర్శలు వ్యక్తం అవున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అధికారుల మధ్య సమన్వయం పెంచి సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

దేశ సమగ్రతను కాపాడుకుందాం

◆ డీఎస్పీ టివివి.ప్రతాప్ ◆ ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో 'స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిద్దాం.. భిన్నత్వంలో ఏకత్వం చాటుదాం' ప్రదర్శన

నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశ సమగ్రతను కాపాడుకోవడం అందరి బాధ్యతని అనంతపురం డీఎస్పీ టివివి.ప్రతాప్ కుమార్ తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం నాడు అనంతపురం జిల్లా కేంద్రంలో 'స్వాతంత్ర స్ఫూర్తిని కొనసాగిద్దాం.. భిన్నత్వంలో ఏకత్వం చాటుదాం' ర్యాలీని నిర్వహించారు. 78 అడుగుల జాతీయ జెండాతో నాయకులు, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. టవర్ క్లాక్ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ప్రదర్శించారు. సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు జెండా ప్రదర్శన కొనసాగింది. అనంతరం స్వాతంత్రం స్ఫూర్తిని పెంపొందించేలా రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశం, రాష్ట్రం, జిల్లా సమగ్రతకు తమవంతు బాధ్యత వహించాలన్నారు. చెడు నిర్మూలనకు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం గాంధీ శాంతియుత పోరాటం సాగించారన్నారు. దీనిని విద్యార్థులు అందరూ నేర్చుకోవాలన్నారు. గాంధీ కలలుగన్న దేశాన్ని నిర్మించడం విద్యార్థులకు మాత్రమే సాధ్యం అన్నారు. సమాజానికి చెడు చేస్తున్న గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ రహిత, మహిళా రక్షణ సమాజాన్ని నిర్మించుకునేందుకు పాటుబడాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివ, భీమేష్, సోము, గణేష్, సాయి, వీరా, ఐద్వా నాయకులు చంద్రిక, కుమారి, రాధా, లలితమ్మ, మదీనా, గౌతమి, నీలవేణి, లక్ష్మి పాల్గొన్నారు.

'టిడ్కో'లో అక్రమార్కులను ఏరివేస్తాం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో అక్రమ లబ్ధిదారులను ఏరివేసి అర్హులందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం నగర శివారులోని చిన్మయనగర్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను సంబంధిత అధికారులు, టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా టిడిపి ప్రభుత్వంలో నిర్మాణాలు ఎక్కడి వరకూ జరిగాయి.. ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నాయి.. లబ్ధిదారుల జాబితాలో మార్పులపై ఆరాతీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టిడిపి హయాంలో పేదలకు అపార్ట్‌మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. దాదాపు 80శాతం పైగా టీడీపీ హయాంలోనే పనులు జరిగాయన్నారు. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ ఒక ఇంచ్ పని కూడా జరగలేదన్నారు. పైగా లబ్ధిదారుల జాబితాలు మార్చి.. వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఇళ్లు కేటాయించారన్నారు. ప్రస్తుతం ఇక్కడ నిర్మాణుషం రాజ్యమేలుతూ.. కట్టిన ఇళ్లు కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. కేవలం రూ.80కోట్లు ఖర్చు పెడితే 2300 మందికి ఇళ్లు ఇవ్వచ్చన్నారు. దీనిపై వెంటనే గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి.. ఇళ్ల నిర్మాణాల్ని వేగవంతం చేస్తామని తెలిపారు. అలాగే అక్రమ లబ్ధిదారులను ఏరివేసి.. అసలైన లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హరిప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, క్లస్టర్ ఇంచార్జిలు రాజారావు, వన్నూరప్ప, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, కురువ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, నాయకులు తాజుద్దీన్, నారాయణస్వామి యాదవ్, తమ్మినేని వేణు, కడియాల కొండన్న, నారాయణస్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలను నివారించాలి

డిఎంహెచ్ఓ ఇబి.దేవి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ ఇబి.దేవి

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

మాతాశిశుమరణాలను నివారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇబి.దేవి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో మాతాశిశు మరణాలపై వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతాశిశు మరణాలు జరిగినప్పుడు వైద్యసిబ్బంది వెంటనే అందుకు కారణాలను తెలుసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్యులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు గర్భిణులకు అందించే పౌష్టికాహారం సంపూరయిగా తీసుకునేలా చూసి, రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు. మాతా మరణాలు జరిగినపుడు జిల్లా నోడల్ టీం క్షేత్రస్థాయిలో విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ 12 వారాలలోపు రిజిస్ట్రర్ చేసుకుని, అన్నిరకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు. రక్త హీనత, గుండె సంబంధిత సమస్యలు, తక్కువ ఎత్తు, ఉమ్మనీరు తక్కువ ఉన్నా వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని సూచించారు. పుట్టిన ప్రతి శిశువుకూ గంటలోపు తల్లిపాలు తాగించాలని వివరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డిఐఓ డాక్టర్ యుగంధర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ శంకర్‌నారాయణ, ఎంపిహెచ్ఇఓ లక్ష్మన్న, ఎంపిహెచ్ఎస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు అవార్డు అందుకుంటున్న నాగరాజు

పాస్టర్ రెడ్డివారి నెహమ్యా నాగరాజుకు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సౌత్ ఇండియా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ యు.ఎలియాజరు చేతుల మీదుగా కమిట్మెంట్ సర్టిఫికెట్‌ను అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అందుకున్నారు. అనంతపురం జిల్లా ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 50వ సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు అనంతపురం హోసన్నా హోలీ గాడ్ చర్చిలో అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఫాస్టర్ జహంగీర్ జాషువా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్‌ను నాగరాజకు అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ 21 మందికి ఒక్కోక్కరికి రూ.1000 చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పి.మార్కు, కె.పరిశుద్ధ రావు, జిఆర్.ఆనంద్, కె.జీవన్‌బాబు, శాంతవర్ధన్, గౌరవ అతిథులు రెవ బందెల రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కెవికె శాస్త్రవేత్త శిరీష

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రైతులు సాగు చేసిన పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిరీష సూచించారు. మంగళవారం మండలంలోని ఎర్రంపల్లి సమీపంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిని దుక్కి దున్నినప్పటి నుంచి పంట కోతకు వచ్చేంత వరకూ రైతులు పంటలను అన్నివిధాలా సంరక్షించుకోవాలని సూచించారు. పంట సాగుతోపాటు నీటితడులు, ఎరువుల వాడకం, కలుపు మొక్కల తొలగింపు, వివిధ రోగాల సోకకుండా ముందు జాగ్రత్తగా చేసుకోవాల్సిన మందుల పిచికారి, తదితర వాటిని క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా వేరుశనగ, రాగి, జొన్న, సజ్జ, తదితర పంటలకు కూడా తెగులు సోకే అవకాశం ఉందన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త శిరీష

యల్లనూరు పాఠశాల ముందు మురుగు

విద్యార్థులు, ఉపాధ్యాయుల అవస్థలు

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ముందు వర్షం నీరు నిల్వ ఉండా చెరువును తలపిస్తోంది. ఇటీవల కురిసిన అరకొర వర్షం నీరు నిల్వ ఉండటంతో మురుగు నీటిగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో పాఠశాలలోకి వెళ్లాలంటే అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాకుండా దుర్వాసన వెదజల్లుతుండటంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి గ్రామంలోని డ్రెయినేజీలు నిండి పాఠశాల ముందు ప్రవహిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో పందులు సంచరిస్తూ విద్యార్థులకు తీవ్ర ఆటంకాలు కలిగించాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ముందు మురుగునీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మురుగునీటిలో సంచరిస్తున్న పందులు.. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థి

'భారత్ ఐటిఐ'లో అక్రమాలు

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని జెఆర్ ఎస్ కాలనీలో ఉన్న భారత్ ఐటిఐ కళాశాల అవినీతి అక్రమాలకు పుట్టినిల్లులా మారిందని ఎస్ఎఫ్ ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి.ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అనంతపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరానికి సంబంధించి ఐటిఐ మెకానికల్ కోర్సు చేసిన విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన లబ్ధి మొత్తం కళాశాల ఖాతాకు జమైనప్పటికీ వాటిని విద్యార్థులకు వెనక్కి ఇవ్వకుండా మూడేళ్లుగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రెండేళ్ల కోర్సుకు రూ.32 వేల ఫీజు వసూలు చేయాల్సి ఉండగా రూ.46 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కళాశాల యాజమాన్యం చేస్తున్న అవినీతి, అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టివి-5 కెమెరామెన్ శేఖర్ మృతికి నివాళి

శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గుండెపోటుతో మృతి చెందిన టివి-5 స్టాఫ్ కెమెరామెన్ శేఖర్‌కు పలువురు సోమవారం నివాళు లర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జేసీ అస్మిత్‌రెడ్డి, పరిటాల సునీత, ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్, టిడిపి యువ నేత పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు బివి వెంకటరాముడు, గంగారం, తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పంట నమోదు చేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ మహేంద్ర

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను విలేజ్ రెవెన్యూ అధికారి, రైతు సేవాకేంద్రం సిబ్బంది సమన్వయంతో పని చేసి పంటలను నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి మహేంద్ర సూచించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, రైతు సేవాకేంద్రం సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయడానికి ముందు రైతులను వెబ్ లాగిన్‌లో ఎంపిక చేసుకుని వారి వివరాలను అప్‌డేట్ చేయాలన్నారు. మండలంలోని 15 పంచాయతీల్లో రీసర్వే పూర్తయిందని, ఆయా గ్రామాలకు సర్వే నంబర్ స్థానంలో అండ్ పార్సెల్ నెంబర్ ఇచ్చారన్నారు. కావున అప్రమత్తంగా ఈ పంట నమోదు చేయాలన్నారు. ఇకపోతే మండలంలో ఇప్పటి వరకు 90 మందికి సిసిఆర్‌సి కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన కౌలు రైతులను గుర్తించి త్వరలోనే కార్డులు అందజేస్తామన్నారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ రఘు మాట్లాడుతూ కచ్చితంగా ఏ పంట నమోదు చేసి ఉంటే ఆ పంటనే ఎంత విస్తీర్ణములో సాగు చేసి ఉంటారో నమోదు చేయాలన్నారు.

మంత్రి టీజీ భరత్‌ను కలిసిన 'చిరోళ్ల'



మంత్రి టిజి.భరత్‌తో చిరోళ్ల రామాంజనేయులు

అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్‌ను మంగళవారం సెంట్రల్ టిడిపి కార్యాలయంలో అనంతపురం ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి దళిత, గిరిజనులకు ప్రాధాన్యత కల్పించి జీవనోపాధి పెంచేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

NAME AND DATE OF BIRTH CORRECTION

I,GULLAGAANI VENKATA LAKSHMAIAH alias VENKATA LASHMAIAH S/O GULLAGANI RAMAKRISHNA D No.3-38A, B.C.Colony, Upparapalli, Ananthapuramu-515002 A.P, I submit that, my original date of birth is 01-01-1976 and the same is mentioned in my Aadhaar Card bearing No. 5599 7928 7759. I submit that, my date of birth was wrongly mentioned as 01-02-1975 in. my HDFC Life Insurance Company Limited Policy (Previously ING Life Insurance). Hence, I request the concernedauthorities, kindly consider my date of Birth as 01-01-1976 as per my Aadhaar card

In the Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu.
I.A.No. 69/2024 in O.S.No.30/2024

Between:
Mallela Jayaramudu ... **Petitioner / Plaintiff**
V/s
B.Narayana Swamy ... **Respondent/Defendant**

Notice to Respondent / Defendant

To,
B.Narayana Swamy
S/o Late B.Pakkeerappa,
D.No.14-281, Basappa Street, Guntakal Town,
Ananthapuramu District

పై కనబరచిన I.A.No. 69/2024 in O.S.No.30/2024 ప్రతివాది హాజరు నిమిత్తము 20.08.2024వ తేదీన వాయిదా వున్నది. కావున ఆరోజు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు వుత్తర్వుల మేరకు)

అల్లు నారాయణప్ప అడ్వకేటు,
అనంతపురము. సెల్: 9908616177

In the Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu.
O.S.No.30/2024

Between:
Mallela Jayaramudu ... **Plaintiff**
V/s
B.Narayana Swamy ... **Defendant**

Notice to Defendant

To,
B.Narayana Swamy
S/o Late B.Pakkeerappa,
D.No.14-281, Basappa Street, Guntakal Town,
Ananthapuramu District

పై దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము 20.08.2024వ తేదీన వాయిదా ఉన్నది. కావున ఆరోజు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు వుత్తర్వుల మేరకు)

అల్లు నారాయణప్ప అడ్వకేటు,
అనంతపురము. సెల్: 9908616177

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా 1.నరసింహమూర్తి, 2.సోమ శేఖర్, 3.ఎన్.ఎన్.క్రిష్ణ అందరిది బెంగళూరు నివాసులు. 4. రాచేపల్లి శివ 5.ధనుంజయ వీరు రాయదుర్గం నివాసులు. వీరందరు చేరి శిలివాళం శాంతి ప్రసాద్ మరియు ఇతరులపైన, పై తెలిపిన వారందరూ చేరి మహారాజ రాజశ్రీ రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు I.A.234 / 2024 in O.S.123 / 2024 దావా వేసివున్నారు. పై కేసు నందు చూని షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా కక్షిదారులు అయిన శిరివాళం శాంతి ప్రసాద్ మరియు ఇతరులకు దావా ఆస్తిలో భాగము ఉన్నది. కావున నా కక్షిదారులు పై కేసును నడుపుకొనుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తి కోర్టు నందు పెండింగ్‌లు వున్నది. కావున సదరి ఆస్తిపై క్రయ, విక్రయాలు జరగరాదని ఈ నోటీసు పూర్వకముగా తెలియ చేయుచున్నాను.

షెడ్యూలు

దావా సర్వే నెంబరు 398 (ప్రస్తుతం 398/A, 398/B, 398/C) విస్తీర్ణం ఎ 3-52 సెం॥ మరియు సర్వే నంబరు 399 నందు ఎ1-60సెం॥ భూమి, బి.టి.పి. మెయిన్ రోడ్డు, రాయదుర్గం, అనంతపురము జిల్లా.

ఇట్లు : **సి.ఎస్. నరసింహారావు**
అడ్వకేటు, రాయదుర్గం

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కడప

I.A.No. 767/2024 in
M.V.O.P.No. 493/2016

కె.వకులాదేవి, W/o రాఘవేంద్ర ప్రసాద్.
...పిటీషనర్

Vs

1. వడ్డె శివశంకర్, S/o నడిపెన్న, డోర్‌నెం.3/1076-1, టైలర్స్ కాలని, తాడిపత్రి, అనంతపురం జిల్లా.
2. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ లిమిటెడ్ కంపెనీ, డివిజనల్ మేనేజరు, దోబీ ఘాట్ రోడ్డు, కడప జిల్లా.
3. నూతన పాటి ఆనంద్, S/o క్రిష్టప్ప లారి డ్రైవరు, డోర్ నెం.3-47, పి.కొత్తపల్లె గ్రామం, పెద్దపప్పూరు మండలం, అనంతపురం జిల్లా.

...రెస్పాండెంట్స్

పై దావా యందలి వాది 8.12.2014 నాడు జరిగిన రోడ్డు ప్రమాద నిమిత్తము నష్టపరిహార దావా దాఖలు చేసియున్నారు. సదరు లారీ డ్రైవరు మరియు 3వ ప్రతివాది అయిన నీకు పలుమార్లు నోటీసులు పంపినను నీవు గైకొనక పోయినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా 3వ ప్రతివాదికి నోటీసు ప్రకటించడమైనది. కావున తేది :22.8.2024 నాడు నీవు ఖుద్దున గాని వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యందు ఉ:10.30 ని॥లకు హాజరుగా వచ్చి ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల నీకు పరోక్షముగా కోర్టు తీర్మాణము జరుగునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఆదేశము//

ఎమ్.రామక్రిష్ణ, M.A.,B.L.,
అడ్వకేటు, కడప.
సెల్: 95507 58486.

వర్మీ కంపోస్ట్‌తో పంచాయతీలకు ఆదాయం

సర్పంచులు, పంచాయతీ సెక్రటరీల శిక్షణలో ఎంపిడిఒలు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వర్మీ కంపోస్టు తయారు చేయడం ద్వారా పంచాయతీకి ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఎంపిడిఒ కె.తేజోష్ణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో చెత్త నుంచి సంపదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో తడి చెత్త.. పొడి చెత్త వేరు చేసి వర్మీ కంపోస్టు తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి దామోదరమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం చెత్త నుంచి సంపద తయారీపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, మండల విస్తరణ అధికారిణి శైలజారాణి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీ ఆదాయం పెంచుకోవచ్చని ఎంపిడిఒ నిర్మలాకుమారి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కల్లమడి గ్రామంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయడంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి చేరుకుని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, శానిటైజర్ వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ విఆర్‌ఒ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ రఫీ, నాగరాజు, రామాంజనేయులు, వెంకటరమణ, ఓపి.రెడ్డి, రజిత, నర్మద, సర్పంచులు, పక్కీరమ్మ, నాగ మునెమ్మ, తరిమెల ఓబులేసు, నిదనవాడ నారాయణరెడ్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరులో మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

పుట్లూరు : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, కార్యదర్శులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో పరిపాలన అంశాలు, ఆదాయం, మౌలిక సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఇఒఆర్‌డి ఆనందప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, గ్రీన్ అంబాసిడర్లు, తదితరులు, పాల్గొన్నారు.

గార్లదిన్నె : మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు ఎంపిడిఒ విజయభాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటలక్ష్మి, పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

పశుపతి ఆలయం పరిశీలన

పశుపతి నాథుని ఆలయంలో ధ్వంసమైన లింగాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవికుమార్

రాయదుర్గం రూరల్ : గుప్తనిధుల కోసం ధ్వంసం చేసిన మండల పరిధిలోని మెచ్చిరి చదం సమీపంలో లింగాల బండపై వెలసిన పశుపతి నాథుని ఆలయాన్ని కళ్యాణదుర్గం డిఎస్పి రవికుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా విగ్రహం ధ్వంసంపై ఆలయ పూజారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాయదుర్గం అర్బన్, రూరల్ పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యాత్మక గ్రామం మెచ్చిరి గ్రామంలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతోందన్నారు.

సీనియర్ క్రికెట్ జిల్లా జట్టుకు తాడిపత్రి క్రీడాకారుడు

లక్ష్మణ్

తాడిపత్రి : తాడిపత్రి ఆర్డీటీ క్రికెట్ క్యాంపునకు చెందిన ఎర్రమల లక్ష్మణ్‌కుమార్ సీనియర్ జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. లక్ష్మణ్ వెంకటగిరిలో జరిగే అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నాడు. ఎంపిక పట్ల సీనియర్ కోచ్ సాదిక్‌వలి, ఆర్‌డిటి క్రికెట్ కోచ్ భార్గవ్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

డెంగీపై అవగాహన

రికార్డులు పరిశీలిస్తున్న శ్రీనివాసులు

యాడికి : మండలంలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యసిబ్బంది శుక్రవారం డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలన్నారు. ప్రతి శుక్రవారం నీటితొట్టెలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీటిని నింపుకోవాలని సూచించారు. తర్వాత ఆసుపత్రితోపాటు ల్యాబ్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ సుమతీదేవి, సూపర్‌వైజర్ షబ్బీర్, ఏఎన్‌ఎం రజినీ, ఎంఎల్‌హెచ్‌పి ఉమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ సాయిలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐకెపి వార్షికోత్సవ మహాసభ

పుట్లూరు : మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ యోగానందరెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారి కావాలని ప్రభుత్వం ఆశిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ లక్షాధికారి అయ్యేందుకు కృషి చేయాలని మహిళా సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట రామిరెడ్డి, సీసీలు, మహిళా సంఘాల లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల ఎంపిడిఒగా నిర్మలాకుమారి

శింగనమల : మండల ఎంపిడిఒగా నిర్మలకుమారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న నిర్మలకుమారిని ఎన్నికల విధుల్లో భాగగా అన్నమయ్య జిల్లా రాయచోటికి బదిలీ వెళ్లారు. ఈనేపథ్యంలో ఎన్నికల అనంతరం తిరిగి నిర్మలకుమారిని ఇక్కడికే బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు.

అవయవదానానికి ముందుకురండి

బొమ్మనహాల్ : ప్రతి ఒక్కరూ తాము చనిపోయిన తర్వాత అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావాలని వైద్యసిబ్బంది పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు శ్రీధర్‌ఘట్ట, దర్గాహొన్నూరు ప్రాథమిక ఆసుపత్రుల పరిధిలోని వైద్య సిబ్బంది ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవాలు దానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉప కేంద్రాల వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో డీఎస్పీ ప్రత్యేక పూజలు

యాడికి : శ్రావణమాసం 2వ మంగళవారం సందర్భంగా తాడిపత్రి డీఎస్పీ జనార్ధన్‌నాయుడు కుటుంబ సమేతంగా లక్ష్మీ చెన్నకేశవస్వామి, పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవస్వామి ప్రధాన అర్చకుడు హరి, తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న డీఎస్పీ జనార్ధన్‌నాయుడు దంపతులు

జాతీయ పతాకం ప్రదర్శన

రాయదుర్గంలో భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో 300 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వీరేష్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి ప్రారంభమైన ప్రదర్శన వినాయక కూడలి వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్లు డి.శ్రీనివాసులు, ఎర్రన్న, మండల విద్యాశాఖ అధికారి ఇ.వెంకటరమేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు త్రివర్ణ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకం గొప్పదనం గురించి తెలియజేయడానికే ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, కోదండరామ్, నాగప్ప, ఎన్‌సిసి కోఆర్డినేటర్ కిరణ్, అధ్యాపకులు పద్మావతి, బాలనరసింహులు, ఫరీషా, బాబు, దేవదాసు, వెంకటేష్, పాలరాజు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

పామిడి : దేశభక్తి నినాదాలు, గీతాలతో మండల కేంద్రంలోని వీధులు మారుమోగాయి. పట్టనంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి యూనిట్, పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మీదేవి, మండల విద్యాధికారి జయానాయక్, ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, ఎన్‌సిసి అధికారి రామాంజనేయులు, ఉపాధ్యాయులు రామకృష్ణ, యల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీదేవి, హెచ్‌ఎం విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలవ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఐకెపి ఎపిఎం నీలామని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి పిలుపునిచ్చారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా జననీ మండల సమైక్య లీడర్లు, విద్యార్థులు, ఐకెపి సిబ్బందితో కలిసి స్థానిక స్త్రీశక్తి భవన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు మల్లికార్జునరెడ్డి, నరసింహులు, దొనతిమప్ప, వేణుగోపాల్, మండల సమైక్య లీడర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

పుట్లూరు : మండల వ్యాప్తంగా ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 19వతేదీ వరకూ నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16వ తేదీ నుంచి ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ క్రిష్టప్ప, వీఆర్‌ఒలు, సర్వేయర్లు. తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల వ్యాప్తంగా ఈనెల 16వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ అరుణకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16న బొందలవాడ, 17న దుగుమర్రి, 20న కేసేపల్లి, 21న చామలూరు, 22. నడిమిదొడ్డి, 23న వెంకటాంపల్లి, 24న శోదనపల్లి, 27న గంగనపల్లి, 28న గూగూడు, 29, 30, 31వ తేదీల్లో నార్పల, వచ్చేనెల 3న పులసలనూతల, 4న బండ్లపల్లి, 5న దుర్గం, 6న సిద్ధిరాచర్ల, 10న పప్పూరు గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ జ్యోతిరాణి, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్-జాతీయ ఫుట్‌బాల్ జూనియర్ బాలికల టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళలు ఏ రంగంలో అయినా రాణించగలరని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరం సమీపంలోని ఆర్డీటీ స్టేడియంలో జాతీయ ఫుట్‌బాల్ జూనియర్ బాలికల టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలు ఇటీవల అబ్బాయిలు కంటే ధీటుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. ముఖ్యంగా గతంలో పురుషులకే పరిమితమైన ఫుట్‌బాల్, హాకీ వంటి క్రీడల్లో ఇప్పుడు అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా ఆడుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని రాష్ట్రాల క్రీడాకారులకు తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఎపి ఫుట్‌బాల్ ఫెడరేషన్ డైరెక్టర్ రాజేష్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, టిడిపి యాదవ సాధికార సమితి సభ్యుడు నారాయణస్వామి యాదవ్, టిడిపి నాయకుడు ధరూర్ ఓబుళనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్

బుక్కరాయసముద్రం : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా అర్నేని కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వాల్మీకి, బోయ జాతి హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ వైద్యులు పరిమితులు దాటొద్దు



గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాజేష్

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని గ్రామీణ వైద్యులు తమ పరిమితులు మించి హద్దులు దాటితే శాఖాపరమైన చర్యలు తప్పవని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామీణ వైద్యుల బాధ్యతలు, విధులు, శాఖ పరమైన చర్యలు, గరిష్ట పరిమితులు, రెఫర్స్, చిన్నపాటి ప్రథమ చికిత్సలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స కేంద్రం బోర్డు ఏర్పాటు చేసి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు చికిత్స చేయరాదన్నారు. అలాంటి కేసులు ఏమైనా వస్తే ప్రభుత్వాసుపత్రికి సిఫారసు చేయాలని సూచించారు. అనవసరంగా సెలైన్ బాటిల్ పెట్టడం, కాన్పులు, అబార్షన్లు చేయడం, స్టెరాయిడ్ మందులు లాంటివి ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షులు మంజునాథ్, ఉపాధ్యక్షుడు సోమశేఖర్, ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.

గ్రామోత్సవంలో చౌడేశ్వరీదేవి అమ్మవారు

చౌడేశ్వరీదేవి గ్రామోత్సవం

యల్లనూరు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరీదేవి అమ్మవారి గ్రామోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారి మూలవిరాట్‌కు ప్రాణప్రతిష్ట చేశారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో హోమాలు, యజ్ఞ యాగదుల చేశారు. తర్వాత అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తహశీల్దార్లకు సన్మానం

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ సుమతిని స్థానిక కార్యాలయంలో మండల జనసేన నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సన్మానించిన వారిలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయుడు, నాయకులు ఎరడికెర క్యాతన్న, రాజావలి, పొబ్బర్లపల్లి తిప్పేరుద్ర, కోనాపురం కరేగౌడ, బుడిమేపల్లి తిమ్మరాజు, ధనుంజయ, కన్నేపల్లి రాజేష్, నాగిరెడ్డిపల్లి శివ, చెలిమేపల్లి హనుమంతు, ఎరడికెర హరికృష్ణ, బ్రహ్మసముద్రం శివానంద, చిత్రలింగ, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు బొకే అందజేస్తున్న నాయకులు

కుందుర్పి : నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ఎస్‌పి.శ్రీనివాసులును పలువురు ప్రజాప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఎంపిపి కమలా నాగరాజు, ఎనములదొడ్డి సర్పంచి తనయుడు విజయ్‌కుమార్, జంబుగుంపుల సర్పంచి గంగాధర్, బసాపురం సర్పంచి లలితమ్మ బొమ్మయ్య, తెనగల్లు సర్పంచి వరలక్ష్మి వెంకటేశులు, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, వైసిపి సీనియర్ నాయకుడు జి.నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ కుళ్లాయప్ప, తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనాయక్‌ను సాఫ్ట్‌వేర్ సుబ్బర హరి మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలన్న సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి-రాయదుర్గం

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై కనీస అవగాహన కలిగి ఉండాలని రాయదుర్గం మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారెంపల్లి తండాలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఎలాంటి వ్యాధులు దరి చేరకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రాణాంతక వ్యాధులైన మలేరియా, డెంగీ, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాల్లో చిప్పలు, టైర్లు వంటివి ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. కాగా నీటిని వేడి చేసుకుని చల్లార్చుకుని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎచ్‌పి మనోహర్, హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ, ఆశా, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి దారుణహత్య

మృతిచెందిన తిప్పేస్వామి

కళ్యాణదుర్గం : కందుకూరు మండలానికి చెందిన తిప్పేస్వామి (42) సోమవారం రాత్రి దారుణహత్యకు గురయ్యాడు. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. తిప్పేస్వామికి రాళ్లపల్లి గ్రామంలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉండేదన్నారు. ఈక్రమంలో అదేగ్రామంలో తిప్పేస్వామి ఇల్లు నిర్మించేందుకు ఐచర్ వాహనంలో ఇంటి సామగ్రిని కంబదూరు నుంచి తీసుకెళ్లాడు. ఐచర్ వెళ్లిపోయిన తర్వాత వెనకనుంచి తిప్పేస్వామి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. అప్పటికే కాపు కాచిన రాళ్లపల్లి గ్రామానికి చెందిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు తిప్పేస్వామిని బండరాళ్లతో కొట్టి తీవ్రంగా దాడి చేశారు. దీంతో స్పృహ కోల్పోయి పడిపోవడంతో రాత్రి అటుగా వెళ్తున్న వాహనదారులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మంగళవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య సుశీలమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిందితులు అరెస్టు

హత్యకేసులో ఇద్దరు నిందితులను కందుకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ నిందితులు సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో రాళ్లపల్లి విఆర్‌ఓ ఆదినారాయణ సమక్షంలో లొంగి పోయారన్నారు. కందుకూరు మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన నరేష్, రాజు కలిసి తిప్పేస్వామిని హత్య చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. నిందితులను రిమాండ్‌కు పంపామన్నారు.

పోక్సో కేసులో నిందితుడు అరెస్టు

గార్లదిన్నె : పోక్సో కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు గార్లదిన్నె పోలీసులు తెలిపారు. మండల కేంద్రంలోని డ్యాం రోడ్డు సమీపంలో ఉన్న మాధవిని నాలుగేళ్ల క్రితం కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామానికి చెందిన సురేంద్రకు ఇచ్చి పెళ్లి చేశారు. అయితే పెళ్లయిన సంవత్సరం నుంచే సురేంద్ర తన భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తుండేవాడు. అదనపు కట్నం తీసుకురాకపోవడంతో భార్యపై కోపంతో తన మూడేళ్ల కూతురిపై అసభ్యంగా ప్రవర్తించేవాడు. దీంతో బాధితురాలు మాధవి అనంతపురంలో గ్రీవెన్స్ డేలో సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాల మేరకు నిందితుడు సురేంద్రపై పోక్సో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.